రామచంద్రాపురంలో పెసా గ్రామ సభ

వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 19 : మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఇసుక రీచ్ నిర్వహణకు అధికారులు మంగళవారం పెసా గ్రామ సభ నిర్వహించారు. శ్రీ కనకదుర్గ గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వారికి ఇసుక రీచ్ నిర్వహణకు గ్రామ సభ ఏకగ్రీవ తీర్మాణం చేసింది. సభలో ములుగు పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీహోహనుమంతరావు, సర్పంచ్ అట్టం సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల దినోత్సవం

ములుగురూరల్, డిసెంబర్ 19 : ములుగు మండలం బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్‌లో స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు డీడబ్ల్యూవో ప్రేమలత మంగళవారం ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై ప్రారంభించనున్నారు.

ఎస్సీ, ఎస్టీ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి

ఏటూరునాగారం, డిసెంబర్ 19 : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మళ్లించకుండా సక్రమంగా ఖర్చు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కొత్త సర్కారు మాలలకు పదవులు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు భూములు పంపిణీ చేసి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ దళితులకు భూములపై హక్కులు కల్పించాలన్నారు. దళిత మహిళా ఉద్యోగులపై కొంత మంది ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి వేల్పుల సమ్మక్క, నాయకులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల కేటాయింపుపై రీ ఎంక్వైరీ

- డిసెంబర్ 28 లోపు నివేదిక అందించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై రీ ఎంక్వైరీ చేసి డిసెంబర్ 28 లోపు నివేదిక అందించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఇండ్ల కేటాయింపుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అనర్హులను గుర్తించేందుకు అధికారులను 8 బృందాలుగా నియమించామన్నారు. ఇండ్ల కేటాయింపునకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి ఇండ్లను అందిస్తామన్నారు. భాస్కర్‌గడ్డలో నిర్మించిన 416 ఇండ్ల కేటాయింపులో ఎవరికైనా అభ్యంతరాలుంటే వెంటనే రాత పూర్వకంగా అందించాలన్నారు. ఇండ్ల దరఖాస్తు సమయంలో ఏదైనా తప్పుడు సమాచారం అందిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

రాబోయే లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సవరణ, మార్పులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

డాటా అనలిస్ట్ ఉద్యోగుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 3 డాటా అనలిస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు డిగ్రీ, పీజీ, ఎంసీఏ ఉత్తీర్ణులై ఉండాలని, టైపింగ్‌లో అనుభవం, ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం ఉండి, ఆన్‌లైన్ అప్లికేషన్, రిపోర్టులు తయారు చేసే విధానం తెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

గాంధీనగర్‌లో హైవేపై ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఆటో డ్రైవర్ల ధర్నా, ర్యాలీ

గణపురం, డిసెంబర్ 19 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట ప్రభుత్వం తమ జీవనోపాధిపై దెబ్బ కొట్టొద్దని గాంధీనగర్ జంక్షన్ వద్ద మంగళవారం ఆటో డ్రైవర్లు ధర్నా చేశారు. మండల కేంద్రం నుంచి ఆటోలతో ర్యాలీ తీశారు. హైవేపై గంటపాటు ధర్నా చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు హసన్, ఉపాధ్యక్షుడు మోషా, రామగిరి సంపత్, శ్రీను, రాహుల్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి, డిసెంబర్19 : మండల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సభను ఎంపీపీ సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులకు అందించాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో కృష్ణవేణి, ఎస్వో సునీత, డీఆర్‌డీఏ పీడీ పురుషోత్తం, జడ్పీటీసీ సదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎంజేపీ గురుకులాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కృష్ణకాలనీ/గణపురం : భూపాలపల్లిలోని భాస్కర్ గడ్డ, గణపురం మండలంలోని సీతారాంపురం, అప్పయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ ప్రకాశ్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు దేవన్, బోయిని రాజబాబు, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు. గణపురంలో ఎంపీపీ రజిత, సర్పంచ్‌లు రామంచ భద్రయ్య, మామిడి రవి, మాజీ పాల్గొన్నారు. అలాగే బుర్రకాయల గూడెం, నగరంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పీటీసీ గండ్ర పద్మ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ కాలియా సాగర్, సర్పంచ్‌లు విజయ, కుమార్, ముత్యాల రాజయ్య పాల్గొన్నారు.

ఏటూరునాగారానికి అయోధ్య అక్షింతలు

రామాలయానికి తీసుకెళ్తున్న అక్షింతలు

ఏటూరునాగారం, డిసెంబర్ 19: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ జన్మభూమి అక్షింతలు బజరంగదల్ సేవకుల ఆధ్వర్యంలో మంగళవారం ఏటూరునాగారానికి వచ్చాయి. జిల్లా కేంద్రం నుంచి సేవకులు తీసుకురాగా స్థానిక రామాలయం కమిటీ స్వాగతం పలికి ఆలయానికి అక్షింతలను తరలించారు. వీటిని ప్రతి ఇంటికి చేర్చేలా చర్యలు తీసుకుంటామని ఆర్ఎస్ఎస్ సంఘ్ సభ్యులు పొదెం రవీందర్, దామెర సమ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ మోడెం రమేశ్, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పరుగుపందెం పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై శ్రావణ్ కుమార్

కృష్ణకాలనీ, డిసెంబర్ 19 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని భూపాలపల్లి ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో బాలబాలికలకు వివిధ విభాగాల్లో పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్‌త్రో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య, సహాయ కార్యదర్శులు సారంగపాణి, సుద్దం సాంబమూర్తి, బండి ప్రసాద్, కోచ్ ఐశ్వర్య, పీఈటీలు వీరన్న, పూర్ణిమ, పసుల రవికుమార్, జితేందర్ నాయక్, రవీందర్, నిరంజన్ రెడ్డి, రాజేశ్వరి, సృజన తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో మేడిపల్లి గురుకులం విద్యార్థినుల ప్రతిభ

కాటారం : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అథ్లెటిక్స్‌లో అండర్-16 విభాగంలో మేడిపల్లి గిరిజన గురుకులం విద్యార్థినులు ఎం వైష్ణవి, వీ శ్వేత ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే అసిఫాబాద్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో ఖోఖోలో బీ అపర్ణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. వారిని హెచ్ఎం రవిశంకర్, పీడీ వీరన్న, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ఒడిశాలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కాటారం గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థి ఎస్ చరణ్ ఎంపికయ్యాడు. ఇటీవల మహబూబ్ నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగం వాలీబాల్ పోటీలో చరణ్ ప్రతిభ కనబరిచాడు. విద్యార్థిని ప్రిన్సిపాల్ బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, శ్రీనివాస్, పీడీ శ్రీనివాస్, సతీశ్, కోచ్ వెంకటేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Male Councillor for our overseas consultancy (Experience Candidate will be preferred with attractive Salary). Cont: 8106349938, 9849248509.
NTW-321593

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

BUSINESS OFFER

★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

CHANGE OF NAME

I, MUJJIGA ARUNA (New Name), previously called MUGGIGA ARUNA (Old Name), and R/o. H.No. 24-2-247, Shastri Nagar, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda District -506004, T.S., India. and solemnly declare. both are same.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రామ్మోహన్‌రావు

ఓపెన్‌కాస్టు నుంచి రామప్ప గుడిని రక్షించాలి

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి వినతి

వెంకటాపూర్, డిసెంబర్ 19 : ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప గుడిని ఓపెన్‌కాస్ట్ నుంచి రక్షణ కల్పించాలని, యునెస్కో నిబంధనల మేరకు అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి పది కిలోమీటర్ల దూరంలో సింగరేణి ఓపెన్ కాస్టు మైనింగ్ చేయడానికి ఇరువై ఏండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నదని, ప్రపంచ వారసత్వ హోదా లభించిన మళ్లీ అనుమతుల కోసం సింగరేణి తన ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఓపెన్ కాస్టు తవ్వకాలు చేపడితే శిల్పకళ నేల కూలే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటివరకు ఆ సంస్థకు ఇచ్చిన అనుమతులన్నీ రద్దు చేసి రామప్పను కాపాడాలని కేంద్ర మంత్రిని కోరమన్నారు. రామప్ప చుట్టూ పది కిలోమీటర్ల పరిధిని బఫర్‌జోన్‌గా ప్రకటించాలని కోరినట్లు చెప్పారు.

అదనపు ఎస్పీకి సన్మానం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19: భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన అంగోత్ నరేశ్ నాయక్‌కు మంగళవారం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తిరుపతి నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య నాయక్ పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

లక్నవరం యాసంగి తైబందీ ఖరారు

కోట కాల్వల కింద 1,900 ఎకరాల సాగుకు నిర్ణయం

గోవిందరావుపేట, డిసెంబర్ 19 : లక్నవరం సరస్సు కింద ఉన్న కోట కాల్వకు తైబందీ ఖరారు నిర్ణయించారు. మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. రొటేషన్ ప్రకారం కోట కాల్వల కింద 1,900 ఎకరాలకు నీరు ఇవ్వనున్నట్లు డీఈ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లక్నవరం సరస్సులో 26.4అడుగుల నీటి మట్టం ఉందని, ఫిబ్రవరిలో జరుగనున్న మేడారం జాతరకు లక్నవరం నుంచే జంపన్నవాగుకు నీరు విడుదల చేయనున్న దృష్ట్యా రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అక్రమంగా మోటర్లు పెట్టి నీటిని వాడుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి, ఐబీ ఏఈలు క్రాంతి కుమార్, ఉపేందర్ రెడ్డి, అర్షత్ పాల్గొన్నారు.

ఈ నెల 22న రామప్ప తైబందీ ఖరారు

వెంకటాపూర్ : మండలంలోని పాలంపేట రామప్ప చెరువు తైబందీని ఈ నెల 22న ఖరారు చేయనున్నట్లు ఇరిగేషన్ డీఈ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని రైతు వేదికలో తహసీల్దార్ అధ్యక్షతన , ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమక్షంలో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19: స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. నెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు 46 కోర్సుల్లో ఉచితంగా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న 146 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. కో-ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, ప్రాజెక్ట్ లీడర్లు సాదిక్, సూరిబాబు పాల్గొన్నారు.

కారు ప్రమాద మృతదేహాలు స్వగ్రామానికి తరలింపు

శోక సంద్రమైన కమలాపురం

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మంగపేట, డిసెంబర్19 : శబరిమలలో దర్శనం చేసుకొని వస్తూ ఈనెల 17న తమిళనాడు రాష్ట్రంలోని తెని జిల్లా, పెరియాకుళం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కమలాపురానికి చెందిన తలారి సుబ్బయ్యనాయుడు, నర్రా సాంబశివరావు, నిమ్మల వెంకటరాజు మృతదేహాలను మూడు అంబులెన్సులో మంగళవారం స్వగ్రామానికి తరలించారు. ప్రమాదం జరిగిన స్థలం నుంచి కమలాపురానికి 1,200 కిలోమీటర్లు ఉండడంతో మృతదేహాల తరలింపునకు 27 గంటల సమయం పట్టింది. మృతదేహాలు ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా గొల్లుమన్నారు. బాధితుల రోదన పలువురిని కంటతడి పెట్టించింది.

గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బడితల సమ్మయ్య

కార్మికులను ఓట్లడిగే హక్కు టీబీజీకేఎస్‌కే ఉంది..

భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు సమ్మయ్య

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : సింగరేణి కార్మికులను ఓట్లడిగే హక్కు టీబీజీకేఎస్‌కే ఉందని భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య అన్నారు. 60 హక్కులకు పైగా కార్మికులకు అందించామన్నారు. మంగళవారం భూపాలపల్లి కేటీకే-5 ఇంక్లైన్‌లో సమ్మయ్య గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. జాతీయ సంఘాలు కార్మికుల హక్కులను హరించాయని, సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో కారుణ్య నియామకాలు చేపట్టమన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ సాంబయ్య, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారయ్య యాదవ్

ములుగురూరల్, డిసెంబర్ 19 : క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడడంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నెబోయిన సారయ్యయాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా ఇన్‌చార్జి క్రీడల అధికారి వెంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నానం రాజయ్యతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు ఉద్యోగ రంగాల్లో ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. స్కేటింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం జిల్లా అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోరిక అశోక్‌బాబు, పోషకులుగా దొంతిరెడ్డి బలరాంరెడ్డి, గండ్రకోట కుమార్, గౌరవ అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా సంగ రంజిత్, సుంకరి సహదేవ్, రావులపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పోరిక అస్సిలాల్, ప్రచార కార్యదర్శిగా జీ విష్ణు, సంయుక్త కార్యదర్శులుగా యెట్టి భూషణం, జక్కుల రేవంత్‌యాదవ్, చిలపాక ఆనందం, కోశాధికారిగా పోరిక మోహన్‌లాల్, సలహాదారులుగా సంగ చేరాలు, బల్గూరి వేణు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. పీఈటీలు గుండెబోయిన మల్లయ్య, మాధవి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, డిసెంబర్19 : కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ కోసం http://telanganaepass.cgg.gov.inఅనే వెబ్‌సైట్‌ను, వివరాలకు 94923 65883 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బీఎల్‌వోలకు శిక్షణ

కాటారం, డిసెంబర్19 : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కాటారం, మహాముత్తారం మండలాల బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు నాగరాజు, శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వాజేడులో..

వాజేడు : నూతన ఓటర్ కార్డులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులతో పాటు సవరణలపై మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. నూతన ఓటర్లతోపాటు, మార్పులు చేర్పులు, డబుల్ ఓట్ల తొలగింపు, మృతి చెందిన వారి ఓట్ల తొలగింపుపై రిజిస్టర్ నిర్వహణ, నమోదులపై బీఎల్‌వోలకు తహసీల్దార్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. నాయబ్ తహసీల్దార్ రహుల్ చంద్రవర్మ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కానిస్టేబుల్ ఎంపిక

గణపురం, డిసెంబర్ 19 : ఈ నెల 23, 24, 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాలాజీనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు మండల కేంద్రంలోని పీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న పీసీ కంచెర్ల సతీశ్ ఎంపికయ్యారు. ఆయన ఉమ్మడి జిల్లా టీం తరపున ఆడనున్నారు. సతీశ్‌ను బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు రవీందర్, జనరల్ సెక్రటరీ వీరన్న, సెలక్షన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కన్నాయిగూడెం, డిసెంబర్ 19 : మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఓడీసీఎంఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎంపీపీ జనగం సమ్మక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

మల్హర్, డిసెంబర్19: మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులపై మంగళవారం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. పనుల్లో జరిగిన అక్రమాలపై రూ.61,812 రికవరీకి అడిషనల్ డీఆర్డీఓ అవినాశ్ ఆదేశించారు. కార్యక్రమంలో విజిలెన్స్ వింగ్ అధికారి రుబీనా బేగం, సీనియర్ క్వాలిటీ అధికారి కేతావత్ ధరం సింగ్, శ్రీనివాస్, ఎంపీడీఓ మల్లాల్‌రావు, ఎంపీఓ విక్రమ్, ఏపీఓ హరీశ్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు వైష్ణవి ఎంపిక

చిట్యాల, డిసెంబర్ 19 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీడబ్ల్యూఎస్ఎన్ క్రీడల్లో జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థిని ఆసంపల్లి వైష్ణవి రన్నింగ్, షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. వైష్ణవిని మంగళవారం సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, హెచ్ఎం గిరకాని కృష్ణ, ఎస్ఎంసీ